
# అమ్మ ఒడి

చిలుకూరి దీవెన



పిల్లిలాగా ఇంట్లోకి మెత్తగా అడుగులు వేస్తూ దగ్గరగా వెళ్లి మెడచుట్టూ చేతులు వేసి వెనకనించి 'పిన్నీ' అంటూ గట్టిగా పిలిచేసరికి మాధవి పిన్ని ఉలిక్కిపడి చూసింది నన్ను.

''అరె! సుధా! నువ్వా? బాగున్నావా? అక్కయ్యేదీ?'' అడిగింది, అప్పటిదాకా చదువుతున్న పుస్తకాన్ని పక్కన బెడుతూ.

''అమ్మ ఆటో అతనికి డబ్బులిస్తోంది'' అని నేను చెబుతున్నంతలోనే అమ్మ వచ్చింది. అమ్మ దగ్గర నుంచి సూట్‌కేస్ అందుకుంటూ–

''బాగున్నావా అక్కయ్యా! బయలుదేరేముందు ఫోనయినా చేయలేదే? స్టేషన్‌కి మీ మరిదిని పంపించేదాన్ని కదా''

''ఉన్నీలేవే! ఇది నాకేమన్నా కొత్తూరా? అయినా, సెలవులు, వదిలినప్పటినుంచీ ఇది ఇక్కడికి రావాలని ఒకటే పోరు. దాంతో ఇట్లా వచ్చేసినామంతే!'' అంది.

''పిన్నీ! చిన్నూగాడేడీ, ఇంట్లో లేడా?''అన్నాను.

''వాడు ఇంట్లో ఎప్పుడూ ఉండడు. వాడికి ఆటలే లోకం. ఈ పక్కనే ఎవరో ఇల్లు కట్టుకోవడానికి ఇసుక వేయించుకున్నారు. వాడూ, వాడి ఫ్రెండ్సూ కలసి ఆ ఇసకలోనే ఆటలు!! అని చెబుతుండగానే, వాడు రానే వచ్చాడు.

''మమ్మీ! నీళ్లు అంటూ ఏదో గుర్తుకొచ్చినట్టుగా–

''అమ్మా! నీళ్లు'' అన్నాడు కాస్త ఆయాసపడుతూ, నీరసంగా మమ్మల్ని చూసి 'ఆయ్! పెద్దమ్మా! అక్కా! అని నవ్వుకుంటూ దగ్గరకి వచ్చాడు వికసించిన మొహంతో. వాడి చిన్న బుగ్గల్ని ముద్దాడాను.

ఇసుకలో బాగా ఆడినట్టున్నాడు. చెమటకి ఆ మట్టంతా తలకి, ఒంటికి అతుక్కుపోయింది. అమ్మ ఇచ్చిన అరటిపండును తినడంలో వుండిపోయాడు వాడు.

''అదేమి పిన్నీ, వాడు మొదట మమ్మీ అని, వెంటనే అమ్మా! అంటున్నాడు?'' అడిగాను.

''ఏమీ లేదే! నాకు అమ్మా అంటేనే ఇష్టం. 'మమ్మీ అని పిలిస్తే నచ్చదు. చుట్టుపక్కల పిల్లలందరూ వాళ్లమ్మల్ని మమ్మీ అని అంటారు కదా. తొందర్లో వాడూ అట్లే అన్నాడు. కానీ, మీ బాబాయికి మాత్రం వాడు 'డాడీ' అనంటేనే ఇష్టం. మేం వాడికి అమ్మ, డాడీలం'' అంది నవ్వుతూ.

సాయంకాలం బాబాయి ఇంటికి రావడంతోటే

''మధూ! గాంధీ సినిమా

మళ్లీ వచ్చిందట తెలుగులో. అంటూ లోపలికి వచ్చి మమ్మల్ని చూసి పలకరించి వెళ్లిపోయాడు.

"ఏం పిన్నీ! మీరింకా గాంధీ సినిమా చూడనే లేదా?

"ఎందుకు చూళ్లేదూ! ఆ సినిమాను మీ బాబాయి లెక్కలేనన్ని సార్లు చూశాడు. మాకు చూపిస్తుంటాడు. ముఖ్యంగా చిన్నుగాడికి. ఎందుకంటే హరిశ్చంద్ర వంటి నాటకాల ద్వారా మహాత్మాగాంధీ ఎలా సత్యవ్రతుడయినాడో అట్లే వీడుకూడా మహాత్ముడిని ఆదర్శంగా తీసుకోవాలని మీ బాబాయి ఆశ" అంది.

"బాబాయికి మహాత్మాగాంధీ అంటే అంత అభిమానమా పిన్నీ!"

"ఉత్త అభిమాని కాదే! వీరాభిమాని" అంది నవ్వుతూ.

రెండురోజుల తర్వాత అమ్మ బయలుదేరింది. అక్కడ నాన్నకు ఇబ్బంది కాబట్టి నన్నూ రమ్మంది.

"ఇంటర్ రిజల్ట్స్ కూడా రాలేదు కదా! దీనికి కాలేజీలు తెరిచేటప్పటికి ఇంకా మూడు నెలలు ఉంది లేక్కా కొన్నిరోజులైనా ఇక్కడ వుండనీ" అంది పిన్ని.

నాకూ పిన్నితోనే కొన్ని రోజులు ఇంకా గడపాలని వుంది. మేమిద్దరం ఒక్కటయ్యేసరికి అమ్మ కూడా సరే, నువ్వు తర్వాతరా, అనిచెప్పి తను అనంతపురానికి వెళ్లిపోయింది.

నాకు చిన్నప్పటినుంచీ పిన్ని అంటే చాలా ఇష్టం. అమ్మమ్మ వాళ్లు వుండేది కూడా అనంతపురంలోనే కావడంతో నేను ఎక్కువగా అక్కడే పెరిగాను. అప్పటికి పిన్నికి పెళ్లి కావడంతో అమ్మకు వంట్లో బాగోలేనప్పుడూ, ఆపరేషన్లు జరిగినప్పుడూ పిన్ని మా ఇంట్లోనే వుండేది. పిన్ని అందరిలాగా కాకుండా చాలా ఆధునికంగా ఆలోచించేది. చదువు విషయంలో, పరీక్షల విషయంలో భయం వేసినప్పుడల్లా పిన్ని మాటలు కొండంత ధైర్యాన్నిచ్చేవి. అదీగాక పిన్నికి తెలుగంటే చాలా అభిమానం. అందుకే డిగ్రీలో, ఎం. ఏ లో తెలుగు సాహిత్యం తీసుకుంది. గోల్డ్‌మెడల్ కూడా సాధించింది. పిన్ని విద్య మీద రాసిన ఎన్నో వ్యాసాలు చాలా పత్రికల్లో వచ్చాయి. వాటిని ఎంతోమంది ప్రముఖులు మెచ్చుకున్నారు కూడా! నాలుగేళ్ల క్రితం పిన్నికి పెళ్లై అనంతపురం నించి విజయవాడకు వచ్చేసింది. అక్కడే నాన్‌లోకల్‌గా డి.ఎస్సీ పరీక్షలు రాసి టీచరు ఉద్యోగం సంపాదించుకుంది. విజయవాడలోనే ఉద్యోగం రావడంతో స్కూల్‌కి దగ్గరగానే ఇల్లుకూడా తీసుకున్నారు. పిన్ని మాటమీద నమ్మకంతోనే కదా అమ్మా నాన్నా కూడా నాకు ఇష్టమైన ఆర్ట్స్‌గ్రూప్‌లో నన్ను చేర్పించింది.

చిన్నుగాడితో ఆడుకుంటూ వుంటే నెల రోజులు ఎలా గడిచాయో తెలీలేదు. మధ్యలో నా పరీక్షా ఫలితాల గురించి నేను టెన్షన్ పడుతున్నప్పుడు పిన్నే ధైర్యం చెప్పింది. అనుకున్నట్టుగా నేను ఫస్ట్‌క్లాస్‌లో పాస్ అయ్యాను. ఇక కాలేజీ అప్లికేషన్లు వగయిరా పన్లు చూసుకోవడానికి ఇంక వారం రోజులలోగా ఊరెళ్లిపోవాలి.

"ఆ! అవును ఇంక మళ్లీ చిన్నుగాడిని వాళ్ల నానమ్మ దగ్గర పొద్దున్నే వదలడం, సాయంకాలం పిలుచుకు రావడం మామూలేగా!" అంది.

"ఇంక అమ్మ వాళ్ల ఇంట్లో వదిలే పని లేదు మధూ! వాణ్ణి ఈ సంవత్సరమే స్కూల్లో చేర్పిస్తున్నాం కదా!" అన్నాడు.

"అదేంటండీ! వాడికింకా మూడేళ్లేగా! అప్పుడే స్కూల్‌కా"! అంది.

"మరి మూడేళ్లకి కాకుండా ఇక ఎన్నేళ్లకు పంపిద్దామని అనుకుంటున్నావు! ఆరేళ్లకా? అన్నాడు బాబాయి నవ్వుతూ.

"అవును మరి" అంది.

"అది తెలుగు మీడియం స్కూళ్లలో! ఇంగ్లీష్ మీడియం కాన్వెంట్లలో మూడేళ్లకే చేర్పించాలి" అన్నాడు.

"ఇంగ్లీష్ మీడియం ఎందుకండీ! చక్కగా వాడికి ఆరేళ్లు వచ్చాక తెలుగు మీడియం స్కూలులోనే వేద్దాం" అంది.

నా ఫ్రెండ్స్ దగ్గరా, కొలీగ్స్ దగ్గరా చుట్టుపక్కల వాళ్ల దగ్గరా నా పరువు ఏమయి పోవాలి? ఇంత సంపాదిస్తూ కొడుకుని తెలుగు మీడియంలో చదివిస్తే నవ్విపోరూ!

"ఏంటీ! ఆరేళ్లొచ్చేవరకూ వాణ్ణి ఇంట్లో కూర్చోబెట్టీ, అదీగాక తెలుగు మీడియంలో చేర్పిద్దామా? నా ఫ్రెండ్స్ దగ్గరా, కొలీగ్స్ దగ్గరా చుట్టుపక్కల వాళ్ల దగ్గరా నా పరువు ఏమయిపోవాలి? ఇంత సంపాదిస్తూ కొడుకుని తెలుగు మీడియంలో చదివిస్తే నవ్విపోరూ!" అన్నాడు బాబాయి.

"ఎవరో నలుగురి కోసం మన బిడ్డ బాల్యాన్ని ఎందుకు బలివ్వాలి? మనకేం హక్కుందని వాడి బాల్యాన్ని లాక్కుంటాం చెప్పండి!" అంది పిన్ని కాస్త ఆందోళనగా.

"ఎవరి కోసమో కాదే! ఈ వయస్సు నుంచీ స్కూల్‌కు పోతే తప్ప ఇంగ్లీష్ సరిగ్గా రాదు. అందులో వెనుకబడిపోతే ఇంక అంతే! వీడు చదివీ ఒకటే చదవకా ఒకటే! అయినా మిగతా వాళ్ల పిల్లలు చదువుకోవడం లేదూ, అలాగే వీడూ!"

"ఏమోనండీ! మిగతా పిల్లల తల్లిదండ్రులూ మీలాగే ఇంగ్లీష్ బ్రహ్మవిద్యేమీ కాదు, మాతృభాషలోనే పిల్లలు చదివిన చదువును బాగా ఒంట బట్టించుకుంటారు. అయినా వీడికి పూర్తిగా



ఆధునిక దంత వైద్యం
డా॥ పి.వి. పార్థసారథి,
M.D.S., FAACD (U.S.A)
కాస్మటిక్ డెంటల్ స్పెషలిస్ట్

సొగసైన పలువరసే సగం ధైర్యం !!

అందమైన చిరునవ్వు మనదైనందిన జీవితంపై ఎంతో ప్రభావాన్ని చూపుతుంది. అందమైన పలువరుస ఆత్మస్థైర్యానికి ప్రతీక. చిరునవ్వును పాడు చేసే అంశాలలో విరిగిన పళ్ళు, రంగుమారిన పళ్ళు, వంకర పళ్ళు లేదా ఎత్తుపళ్ళు ప్రధానమైనవి. ఎవరికైతే పైన చెప్పిన సాంఘిక సమస్యలుంటాయో వారికి న్యూనతాభావం లోపించి తాము ఇతరులకంటే తక్కువని, ఆత్మవిశ్వాసాన్ని కోల్పోతారు.

ఆకర్షణీయమైన పళ్ళు, చిరునవ్వు వున్న వారిని, అవి లేనివారిని పోల్చుతూ ప్రపంచ వ్యాప్తంగా ఎంతో మంది మానసిక శాస్త్రవేత్తలు అధ్యయనాలు చేసారు. కొన్ని వేల మందిని ప్రశ్నించి సర్వేల ద్వారా ఎన్నో ఆశ్చర్యకర విషయాలను వెల్లడించారు. వాటిలో కొన్ని... ఎవరికైతే తమ చిరునవ్వుపై సంతృప్తిగా లేరో వారు చదువులో వెనుకబడడం, పది మందిలో కలవడానికి ఇష్టపడకపోవడం, పెళ్ళిళ్ళు ఫంక్షన్లకు దూరంగా ఉండడం, అత్యున్నత లక్ష్యాలను ఎంచుకోకపోవడం, అందంగా కనిపించే తోటి క్లాస్‌మేట్స్‌తో పోటీకి ఆసక్తి కనపరచకపోవడం వంటివి స్పష్టంగా కనిపించాయి.

ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) మానసిక అనమానతలను కూడా అంగవైకల్యంలానే పరిగణిస్తోంది. కేవలం శారీరకంగా, సాంఘీకంగా ధృడంగా ఉన్నా కూడా ఆత్మస్థైర్యం లేకుంటే అది కూడా ఓ వైకల్యమే! శారీరక వైకల్యం కంటే మానసిక వైకల్యం మరింత ప్రమాదకరం.

**అందంగా నిలుస్తోంది 'ఆధునిక దంత వైద్యం'**

ఎంతో అభివృద్ధి చెందిన ఆధునిక దంత వైద్యంలో మీరు బాధపడుతున్న ప్రతి సమస్యకు ఓ సమాధానం ఉంది. ఆధునిక దంత వైద్యం ఖరీదైనదనడం పొరపాటు. మనమనుకున్న బడ్జెట్‌లో చిరునవ్వును అందంగా తీర్చిదిద్దే చిన్న చిన్న చిట్కాలెన్నో వున్నాయి. మనకు దేవుడు అందమైన చిరునవ్వు నివ్వలేదన్న నిరాశ, ఇతరులను చూసి అసూయపడాల్సిన దుస్థితి లేదిక! పెళ్ళిళ్ళు, పార్టీలకు ముందు బట్టలు, నగల కోసం వెచ్చించేంత సమయంలో కేవలం 10 శాతం అన్నింటికంటే ముఖ్యమైన చిరునవ్వును తీర్చిదిద్దు కోవడంలో శ్రద్ధ చూపండి! జరిగే అద్భుతాలు చూడండి.

పార్థ ఉచిత దంత వైద్యశాల & రీసర్చి సెంటర్
600/ 44/77, పెద్దకాపు లే ఔట్, తిరుపతి.
ఫోన్: 0877-2250555, 2250105

రాకుండా పోవడం లేదు కదా! అయిదవ తరగతినుంచే వాడు సులభంగా ఇంగ్లీష్ నేర్చుకోగలుగుతాడు. మా స్కూల్లో పిల్లల్ని తీసుకోండి వాళ్లేమీ ఇంగ్లీషులో వెనక బడలేదు కదా!'' పిన్ని బాబాయికి నచ్చ జెబుతోంది. కానీ బాబాయి మాత్రం వినేలా లేడు.

పిన్ని అంతగా పట్టుబట్టిందంటే ఏదో బలమైన కారణం ఉండి వుంటుందని పించింది. కానీ, నాకెందుకో మాబాబాయి మాటలే సబబుగా అనిపించాయి. అందుకే సాయంకాలం బాబాయి బజారుకు వెళ్లిన తరువాత ఆ విషయాన్నే అడిగాను.

''లేదురా! ప్రాథమిక విద్య మనభాషలో నేర్చుకుంటే వాళ్లకు ఏమి చదువుతున్నారో తెలుస్తుంది. దాన్ని వాళ్లు అర్థం చేసుకోగలుగుతారు. పరాయి భాషలో ప్రాథమిక విద్య నేర్చుకున్న పిల్లలలో సృజనాత్మకశక్తి తగ్గిపోతుంది. వాళ్లు ప్రతిదీ కంఠస్తం చేయడానికే పరిమితమవుతారు. దాంతో కొత్తవిషయం పట్ల జిజ్ఞాస కూడా వుండదు. ఇది నేను చెబుతున్నది కాదు. ప్రపంచంలో ఎందరో విద్యావేత్తలూ, భాషాశాస్త్రవేత్తలూ చెప్పిన విషయం'' అంది పిన్ని.

కానీ, బాబాయి మాత్రం వినేలా లేడు. రెండురోజుల తర్వాత నేను అనంతపురానికి వ చ్చేశాను. కాలేజీలో చేరడం తర్వాత కాలేజీ, ఈ బిజీలో నేను వుండిపోయాను. దసరా సెలవు లప్పుడు పిన్నినీ, చిన్నుగాణ్ణీ యశోద అత్తపెళ్లిలో చూసినా, పెళ్లి హడావుడిలో అంతగా పట్టించుకో లేదు. మళ్లీ పరీక్షలు అయిపోగానే నేనూ, అమ్మ విజయవాడ వెళ్లాము.

''మేము కనిపిస్తేనే పరిగెత్తుకు వచ్చే చిన్నుగాడు, నేను పోయి పలకరించినా, నవ్వి వూరుకున్నాడు. ఆడుకోవడానికి పోలేదు. ఎప్పుడూ టీవీ ముందే కూచుంటున్నాడు. ఇసుకలో ఆడుకోవడానికి పిలిచినా రావడంలేదు. పైగా ఏదో రాసుకుంటున్నాడు. విషయం ఏమిట''ని పిన్నిని అడిగితే చెప్పింది. వాడికి సెలవులు అయిపోయేలాగా ' ఏ ' నుంచి 'జడ్' వరకూ అక్షరాలూ, రెండు ఇంగ్లీష్ పద్యాలూ నేర్చుకుని రావాలని వాడి టీచర్ చెప్పిందట. వాడికి ఆ భయం పట్టుకుంది. అందుకే వాడు ఆడుకోవడానికి కూడా వెళ్లడం లేదు. పోతే ఉదయం సాయంత్రం వాడికి ట్యూషన్లూ ... ఇంగ్లీషు మీడియానికి ఇవన్నీ అవసరమేమో!

వాడి వాలకం మేమున్న మూడురోజుల్లో కూడా ఏమాత్రం మారలేదు. దాంతో నాకు అక్కడుండాలని అనిపించలేదు. అమ్మతోబాటే ఊరికొచ్చేశాను. దసరా సెలవులకు పిన్నీ వాళ్లు అనంతపురానికి వచ్చినా వాడిది అదే వాలకం. అందుకే మరుసటి సంవత్సరం అమ్మే నన్ను విజయవాడ వెళదాం రమ్మంటే చిన్నుగాడే మనసులో మెదిలి వద్దన్నాను.



## ఏక్తా 'స్టార్‌హంట్'

నుదుటన పెద్ద బొట్టు, చేతికి కాశీదారం, వేళ్లకు రకరకాల వుంగరాలు... వెరసి ఏక్తా కపూర్. నిన్నటితరం జంపింగ్ జాక్ జితేంద్ర గారాలపట్టి. పట్టుమని పాతికేళ్లు కూడా లేని ఈ పిల్ల ఇప్పుడు బుల్లితెరకు మహరాణి. క్వీన్ మేకర్. చాలామంది కొత్త తారలు ఈ బుడిగీ ఆశీర్వాదాలతో పైకి వచ్చినవారే. ఉత్తరాదినుంచి దక్షిణాదికి కూడా వచ్చి తన బావుటాను ఎగరేసిన ఏక్తా ఇప్పుడు మళ్లీ తన టీవీ సీరియల్ కోసం కొత్త తారలను అన్వేషిస్తోంది. ఎం.టి.వి. కోసం ఆ పిల్ల ఈ సీరియల్ తీస్తోంది. ఏక్తా వరం దొరికిందంటే నట్టింట తిష్టవేసి ఇంటిల్లిపాది అభిమానం సంపాదించడమే. అందుకే కుర్రపిల్లలంతా ఎగబడుతున్నారు.

ఈ సంత్సరం నాకు డిగ్రీ ఫైనల్ ఇయర్ పరీక్షలు అయిపోయినాయి. పిన్నినీ, చిన్నుగాణ్ణీ చూడకుండా ఉండలేక విజయవాడ వెళ్లాము. చిన్నుగాడు అప్పుడే అలా వున్నాడు; ఇంక ఇప్పుడెలా తయారయ్యాడోనని అనుకుంటూనే లోపలికి వెళ్లాము.

కానీ, ఆశ్చర్యం....

''ఆయ్ పెద్దమ్మా! అక్కా!'' అంటూ దగ్గరకు వచ్చాడు. సందేహం లేదు వీడు పాత చిన్నుగాడే!

వాడిలో వచ్చిన మార్పును చూసి నాకు భలే సంతోషం వేసింది.

''అరె పిన్నీ! వాడు మళ్లీ మామూలుగా అయిపోయినాడే ఎట్లా?'' అన్నాను పిన్నితో.

''అదే మరి! నీకో విషయం తెలుసా వాణ్ణి మేము ముందు వెళుతున్న స్కూలు మాన్పించేశాము. రేపు బళ్లు తీశాక వాడు నాతోబాటు మా స్కూలుకు, అంటే తెలుగు స్కూలుకు వస్తాడు'' అంది పిన్ని.

''అదెలా? మరి దీనికి బాబాయి ఎలా ఒప్పుకున్నాడు?''

''ఆయన ఒప్పుకునేదేమిటీ. చిన్నుగాడి పరిస్థితి చూసి నేనే నిర్ణయం తీసుకున్నాను. ఒక మంచి పనికోసం గొడవ పడితేనేమి అని తెగించాను. అందుకు మీ బాబాయి తీవ్రంగా వ్యతిరేకించాడు. అయితే సరిగ్గా ఆ సమయంలోనే ఓ మంచి పుస్తకంలో గాంధీగారి కొటేషన్లు రెండు నా కంట బడ్డాయి. వాటిని మీ బాబాయికి చూపిం చాను. అవే ఆయన కోపాన్ని శాంతింప జేశాయి''

''ఏం కొటేషన్లూ?'' అన్నాను ఉత్కం ఠగా–

''ఇదిగో'' అంటూ తన చేతిలోని పుస్తకాన్ని చూపించింది.

అందులో–

''ఒకబిడ్డ తన మాతృభాషలో ఒక సంవ త్సరంలో నేర్చుకున్న విద్యను పరభాషలో నేర్చుకోవాలంటే నాలుగేళ్లు పడుతుంది''

''మన పిల్లల ఊహాశక్తిని, సృజనాత్మకశక్తిని ఆంగ్లమాధ్యమంలోని విద్య నాశనం చేసింది. గుడ్డిగా ఐరోపా నాగరికతకు అనువాదకులుగా తయారుచేసింది'' అని వుంది.

''అసలే గాంధీగారి భక్తుడు కదా మీ బాబాయి మారుమాట్లాడలేదు'' అంది నవ్వుతూ పిన్ని.

ఇంతలో చిన్నుగాడు మట్టిలో ఆడి మట్టి కొట్టుకుపోయిన బట్టలతో వచ్చాడు. వాణ్ణి చూసి నాకు ముచ్చటేసింది.

బాబాయి రాగానే ''నాన్నా'' అని దగ్గరకు పోయాడు. నేను మళ్లీ ఆశ్చర్యపోయాను. పిన్ని నన్ను గమనించినట్టుంది.

''మీ బాబాయి ఏ విషయాన్నయినా అభిమానిస్తే ఆషామాషీకాదుగదా'' అంది నాకు అర్థమయిపోయింది.

అప్పుడు చిన్నుగాడు నాకు బళ్లోకెళ్లే వాడిలాగా అనిపించలేదు. అమ్మ ఒళ్లో ఆడుకోవడానికి వెళ్లే వాడిలాగా కనిపించాడు.

★